నానార్థ గాంభీర్య చమత్కారిక

శ్రీ సీతారామం.

నానార్థగాంభీర్యచమత్కారిక

——‡)(౦ ౭ ౦)(‡——

అనునీగ్రంథము

తెనుగుపద్యములు, సంస్కృతశ్లోకములు, హిందుస్తాని - తెనుగు - సంస్కృతము కలి
సియున్న చమత్కారపద్యములు, చదరంగపుయెత్తులు,

మొదలగునవి జేర్చి

కుచ్చర్లపాటి సూర్యనారాయణరాజుగారిచే

గోదావరిజిల్లా యిలాకా తుని పట్టణంబున


వెలసియున్న

శ్రీ రాజా వత్సవాయ వెంకటసింహాద్రిజగపతిరాజు బహదరుగారి

స్వకీయ

శ్రీసీతారామనిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.



డి ౨౦ అగష్టు ౧౮౯౭ సం॥రం



శ్రీరాములు.

———‡§§‡———

శ్రీసీతారామలక్ష్మణభరతశత్రుఘ్న

ఆంజనేయసమేత శ్రీసీతారామాయనమః

శ్రీవిఘ్నేశ్వరాయనమః॥

శ్రీపార్వతీశివాయనమః॥

శ్రీసరస్వతీబ్రహ్మణేనమః॥

——§§‡§§——

నానార్థగాంభీర్యచమత్కారికి.

———

క॥ ఏమీననతా చేలన। నాముంగిటి కేలరాదు నరహరిపిన్నా। రాము లముచ్చారింపిన। ప్రేమతమరిబుద్ధిచెప్పి పిలువవెకలికీ॥

మత్స్య [illegible] కూర్మం - వరాహం - నారసింహం - వామనం - పరశురాము - శ్రీరాము - బలరాము కృష్ణం - కలికి॥

ఏమీననవు - తానుచేలనాడు - నాముంగిటరకరాదు - నరహరి - పిన్నవాడు - ముగ్గురు రాములువచించినా - ప్రేమతో - మరిబుద్ధిజెప్పి - పిలువవె - కలికీ॥

గీ॥ సామువెన్నెలగు త్రిపురాసజ్జదాల్పు। వేల్పుటిల్లాలుపైవోడు విడిదిగన్న। మిన్నపావడగలకన్నెమిన్నగన్న। కన్నెదొరసామిసిరిమిమ్ము గాచుగాంత॥

శంభుమూర్తి - పార్వతీదేవి - మైనాకుడు [illegible] ముగ్రుడు - భూదేవి - సీతాదేవి - శ్రీరాములు

ఉ॥ సోపబృహద్వ్యయాహితునసుక్ సఖుడైనపినాకిలాంఛుజా। శ్రీప [illegible] నంతరంగమున జెల్లగన్నె [illegible] । చాపలలో [illegible]

ఘనంబుగఁ జేయు దేవరఁ । బ్రాపుగఁ బెండ్లియాడు సతి పట్టిని గట్టిగ సంస్మరిం
చెదన్॥

టీ॥ వృషభగు - బృహద్వయ, వాహనయుగల - వృషభతురంగుడగు శివునకు దౌహిత్రైన వి
ఘ్నధనేశ్వర మిత్రుడగు

పిశంగిలాంబుజాక్షిపతి.

పిశంగ్యాః రాత్రియనెడు - అంబుజాక్షి - స్త్రీకి - పతియైన - నిశాపతిని మనంబునఁగన్న

లసత్పిప్పిలా చాపలలోచనేనుఁ

లసత్, ప్రకాశించుచున్న - పిప్పిలా, లక్ష్మియనెడు - చాపలలోచనా, చంచలాక్షియుతోఁ గ
న్నులుగల స్త్రీకి - ఇనుఁడు, పతియైనయట్టి విష్ణువును - ఘనంబు, బాగుగా జేయునట్టి యీశ్వ
రుని పెండ్లియాడిన పార్వతీకుమారుడగు విఘ్నేశ్వరుని దృఢముగ నెల్లప్పుడు దలంచెదను. బృ
హద్వయు - పిశంగిలా - పిప్పిలా పదములకు శ్లోకార్థముల యందు - అశ్వోవై బృహద్వయః రాత్రిర్వై
పిశంగిలా, శ్రీర్వై పిప్పిలా, అను వైదికకోశముల ప్రమాణములు. పిత్రువు మనంబువలన చం
ద్రుడు పుట్టెనను సత్యంబున,

చంద్రమా మనసో జాతః - అను పురుష సూక్తవాక్యము ప్రమాణము

క॥ భర్తృగాపేరిటిపత్నికి । భర్తృగాయగునట్టివాని భర్తృగాసఖునిన్ । భ
క్షించునతనితనయుని । నీక్షించినవానిసుతుని వేడ్కభజింతున్॥

చ॥ వనచరుతండ్రితమ్మునికి వైరులు వైరివినూజ వైరియా । ఘన నకుమా
మ వైరిసుతుగాచిన యాతని పిన్నతండ్రియా । యనఘుని యన్నయన్న
సు నాయువడంచినవానితమ్మునిన్ । నెనరుగగన్నవానిసుతు నేలినవానికి నే
ను మొక్కెదన్॥

గీ॥ తండ్రికొడుకులాకటఁ దరుణుఁ దిరమియింపఁ బుత్రులిద్దఱొందిపోరుగలు
గ । నొకనిఁ జంపి రాజ్య మొకనికిచ్చినప్రభు । వాతఁడిచ్చుమాకు సఖిలశిరులు॥

సూర్యుడు - సోముడు - కుంతీదేవి - కర్ణు [illegible] ధర్మరాజు - భూమి - కృష్ణమూర్తి.

గీ॥ అలినొల్లకయున్నవానశత్రుముగని । అంబులోడాగియున్నవానక్కటముగ
నె । నచ్చినాతని జెరుచ్చుదానిష్టసవతి । సములుదయచేసి నిమ్ముఁ రక్షించుగాత॥

శిష్యులవారు - ౧౦౫ - సముద్రము - బ్రాహ్మణుడు - పార్వతి - [illegible] - [illegible] - సీతారం - [illegible] - [illegible].

క॥ గుడ్డిగొమరుని మదిమిన దొడ్డవానికి న్నగొంపి త్రికి [illegible]
యి। కొమ్మకోడలు పెనిమిటి తమ్మునిదాచె। గిత్తకు [illegible]

క॥ పతిసుతుకుబ్రతిగాఁగాను। సుతిసుతు జైన గొన్న [illegible]
తగ। తలతిగన్న దానిగని సుమ్మతికరుతో మేలాంగిరి [illegible]

సీ॥ రెండవదానిపై మెండుగా గనుచుందు మేటి చేతనసు [illegible]
మాధిపతి మాతృపట్టిని దిగనాడి పంచవాధిపసూనుపరిగనాడి। [illegible]
త్రయి ద్వాదశాంబులు గలపురుషుని బంధించి పురిముట్టి [illegible]
పుముండుగా బడగూర్చి వానికన్నను పెద్దవాని జంపి। [illegible]
రివితో దాసుల బ్రోచుఘనుడు మిమ్ము గాచుగాంత॥

సీ॥ ధరణిపుత్రుని పినతల్లి తమ్ముని సుతు తాత యల్లుని గాంచి [illegible]
కొడుకు తండ్రికి తండ్రి కోడలి యుగుబంటు [illegible]
తమ్ముని యేలిక తండ్రి వియ్యంకుని కూతు పేర్మిగ జెరిగొన్నవాని। [illegible]
దుంచిన ఘనకవు వధము దెచ్చు తండ్రి సుపుత్రి తద్ద్వారి [illegible] మారు। అన్నకోడలు
కోడలు కన్నతండ్రి। భార్యవద్దను [illegible] లువున్న భామ జనను। తనయు చేగ-
కూలిన ఘనుని తల్లి। ధరుడు మీకిచ్చు పుత్రపౌత్రాభివృద్ధి॥

సీ॥ పరగ వెయ్యింటిమీద వదిహేను కన్నులు గలప్రభు లెనమండ్రు [illegible]
లుప। మూడు కుచంబుల ముద్దియ లిరువురు మోహనాక్రాంతము ముడి [illegible]
నొంద। యేడు పాదంబుల యిరువురు భృత్యులు సేవకోచితవృత్తి జేరి [illegible]
ప। తొమ్మిది జిహ్వల తోనున్న పురుషులు కనుసన్నమువ్వగు ఘనత [illegible]
ప। నలురు తలజిహ్వ కన్నులు వైమవేలు। అంఘ్రియాంగ మేపార్చ నలు
రుచుండు। నట్టి దేవుండు బుధులకల్యాణమూర్తి। కామితార్థంబు మీకిచ్చు క
రుణతోడ॥

శ్రీ

నానార్థగాంభీర్యచమత్కారిక.

సీ॥ ఘనపుష్పరుహాశరాజననిస్వారాంబరధర మేననిలదినతరుణీసపతి। కొడుకుశత్రునితండ్రికూతురుతో బుట్టువరసిమర్దించినసతనిజనకు । పతిచేత నాశితంబుపసిడిగైకొను వానికంచుకంబూడ్చినఘనునికూర్మి । పుత్రునిసుత సినతండ్రిబోరిచెటిబంటుతమ్మునిభార్యకు జనయునత్త । కగ్రజాతునియనుజ న్మనాతినికిని చెల్లెలౌ నాతయిత్తపదిన్నవిడ్డ । కొడుకుమామను కూతురుకొడుకు సేవి । నట్టిదేవుండభీష్టంబులిచ్చుగాత॥

ఉదకం - పద్మం - బాణం - లక్ష్మీదేవి - చంద్రుడు - సాంబమూర్తి - పార్వతీదేవి - గంగ - కృష్ణులవారు - శిఖండి - ద్రుపదమహారాజు - ద్రౌపదీదేవి - దృష్టద్యుమ్నమహారాజు - అశ్వత్థామ - ద్రోణాచార్యులవారు - దుర్యోధనుడు - కర్ణుడు - దేవేంద్రుడు - వాలి - అంగదుడు - సుగ్రీవుడు - ఆంజనేయులు - కీచకుడు - హిడింబి - కుంతి - ధర్మరాజు - అర్జునుడు - రుక్మిణీదేవి - దేవకీదేవి - సుభద్ర - అభిమన్యుడు - విరాట్రాజు - ఉత్తర - పరీక్షిన్మహారాజు - కృష్ణమూర్తి.

సీ॥ సలిలంబువ్రాసియూరుదసుధాకరజూటునిలుసంగ కమలనైవెలసి యుండు । తరువాతకమలబాంధవునివిప్పి మునుసటివారివాసుపగ కుబేరుడవును। సలిలతయప్పటిసలిలమాపంక నేనిలుపగమిహిరునై వెలసియుండు । సింధురాననునియాసిమకుజెప్పించి వీక్షింపరుద్రసంఖ్యాక్షరములు। గానబడియున్నయలవానికదనముననను । మించియుంచిన జగజెట్టియుచితముగను । సిరియునాయువుసంకల్పసిద్ధిజయము । పరగదయచేయునీసభాపతికినిపుడు॥

సీ॥ చుకలగదుబ్రోవునెకుకైకెకుమువానియస్త్రంబుసుతునిమేనల్లునన్న । కొడుకుతమ్మునిమేనకోడలిపెదబావతండ్రితండ్రితనూజధవుని మామ । మనమునికేడింటమరియునాతనిశల్లిసవతితమ్మునిరొమ్ముజరచువాని । జనకునికిల్లాలితనయులలో పెద్ద వినగబెంపొందిప్రసిద్ధిగాను । ధరముఖంబునబాహ్యాళిజెరచువాని । సిరియుగలడెలమితస్థిరమువాడు । బరగ గృపసేయునీసభాపతికినిపుడు॥

సీ॥ తనయమ్మతెలిపొన్నుపల్లమోచుమొలనూలు పసిబల్లపిదరిలిఖమొన.

గువాఁడు। తనపట్టిమొకిరింతదినువానిదినువాని కొడుకుతమ్మునకుఁజూపినవా
డు। తనవింటికొప్పునమును వారిదొర తేజి నెలవు పెన్నెరులుగా నెగడువా
డు। తన తేరుసవతి చక్రి నియింటిచుట్టంబు పగతుదాసుతియుంప బరగువా
డు। నట్టి భ్రమకేశుడవ్యయుం డమారినుతుడు। కామితములిచ్చి బ్రోచుత
కరుణతోడ॥

చ॥ ఇలరుహవైరివైరి ధరియించినమేఘుని సామిపుత్రుతో। బలమూత్రి
చన్నవానిపురి భస్మము చేసినయుగ్రవైరితో। బలసుత తుల్యుడౌ సతినిభర్త
కుమారుని వైరిశేఖరో।జ్జ్వల శశిపుత్రు తాత తనుజాత యొసంగుత సర్వ
సంపదల్॥

వృక్షములు- అగ్ని- ఉదకము- మేఘుడు- ఇంద్రుడు- వాలి- రావణాసురుడు- లంక-
ఆంజనేయులు- భీముడు- కృష్ణమూర్తి- మన్మథుడు- ఈశ్వరుడు- బుధుడు- సముద్రుడు-
లక్ష్మీదేవి.

క॥ సురవరుగురుప్రియసతిసుతు। వరునసుని తండ్రిమామతు వరసుతు
మామున్। శిరమందుగొన్న పరుసుతు। నిరతము సేవింతు నియమనిష్ఠలు
మమతిన్॥

దేవేంద్రుడు- బృహస్పతి- తార- బుధుడు- చంద్రుడు- సముద్రుడు- లక్ష్మీదేవి- మన్మథుడు
సాంబమూర్తి- విఘ్నేశ్వరుడు.

క॥ నీరజమిత్రుని సుతుసుతు। మారిమిసతి ధవునితండ్రి కొమరునియు
న్నన్। ధీరతననిబరిమార్చిన। సూనుని సుతుమామ సకలశుభములనొస
గున్॥

సూర్యుడు- యమధర్మరాజు- ధర్మరాజు- ద్రౌపతీదేవి- అర్జునుడు- ధృతరాష్ట్రుడు- దు
శ్శాసనుడు- దుర్యోధనుడు- భీముడు- అభిమన్యుడు- కృష్ణమూర్తి.

గీ॥ పర్వతశ్రేష్ఠపుత్రిక పతివిరోధి। యన్నపెళ్లామునత్తనుగన్నతం
డ్రి। ప్రేమతోడుత నాతని పెద్దబిడ్డ। సున్నమిప్పుడు తేగదే సన్నుతాంగి॥

పార్వతీదేవి - సాంబమూర్తి - మన్మథుడు - బ్రహ్మదేవుడు - సరస్వతీదేవి - లక్ష్మీదేవి - సముద్రుడు - జ్యేష్ఠాదేవి

క॥ శతపత్త్రంబుల మిత్రుని। సుతుఁ జంపినవాని బావ సూనుని మామన్।
సతతము తలఁ ధరియించిన। సుత వాహన వైరి వైరి సున్నంబిడుగొ॥

సూర్యుడు - కర్ణుడు - అర్జునుడు - కృష్ణమూర్తి - మన్మథుడు - చంద్రుడు - సాంబమూర్తి - విఘ్నేశ్వరుడు - ఎలుక - పిల్లి - కుక్క

గీ॥ శతకపత్త్రమిత్రు సుతవైరి జంపిన। నతని బావ పెద్ద యగ్రజుండు।
సతని యాయుధంబు సవని మోదిన। సతడె యితడసుమ్ము యంబుజాక్షి॥

సూర్యుడు - కర్ణుడు - అర్జునుడు - కృష్ణమూర్తి - బలరామస్వామి - నాగలి - దున్నపోతు

క॥ నగపగతుపగతుపగతుని । పగతుండగు మగధరాజు బరమార్థ్యున
యా। జగజెట్టి యన్నతండ్రికి। మగు వాహనమైనయట్టి ధన్యుండితడే॥

దేవేంద్రుడు - నరకాసురుడు - కృష్ణమూర్తి - జరాసంధుడు - భీముడు - ధర్మరాజు - యమధర్మరాజు - దున్నపోతు.

ఉ॥ విరహుల వైరి వైరి సఖి వేడుక సూనుని జేతు బంటు జో। డరుమగ గొ
న్నవాని సుతు నాలి సహోదరి భర్త యనుజను। బెనిమిటి సూను మామ
పరపుత్త్రిక మామ విరోధి తండ్రి సు। స్థిరముగ వచ్చునంచు సముదారగుణా
కరసుంటె నిచ్చటన్॥

మన్మథుడు - సాంబమూర్తి - గంగ - భీష్ములవారు - దుర్యోధనుడు - కర్ణుడు - దేవేంద్రుడు - అర్జునుడు - చిత్రాంగిది - సుభద్ర - కృష్ణమూర్తి - వసుమతీదేవి - సహదేవుడు - అభిమన్యుడు - విరాట్రాజు - ఉత్తర - సింహబలుడు - భీముడు - వాయువు.

చ॥ అసురులు మేఘముల్ కుసుమమాస్యము హేమము భాస్కరుండు
మా। సముసురగంబు శంకరుని చాపము పంకము పాండవాగ్రజుం। డమృత
కరుండు సంపగను ద్ర్యక్షర సంజ్ఞల మధ్యవర్ణముల్ । క్రమముగ నాహ్వ
యం బొనరగన్నిన వేలుపు మిమ్ము బ్రోవుతన్॥

చ॥ మమతను తాను నొక్క చెలి మానినినీ విభు నామ మేమనన్। కమ

లజగంధబలెత్తి కరికంధ ప్రజాపతిచంద్రికాతప। త్రమునుద్రివర్ణయుక్తముగ
వ్రాసినసంమలమధ్యవర్ణముల్। క్రమమున వ్రాసిచూడుమ గజగామిని నాపి
భు నామ మేర్పడున్॥

సారంగ - సార - విధాత - కౌముది - గొడుగు

చ॥ సరసిజనేత్రి నీమగని చక్కని పేరు వచింపుమన్న సప్పరమాపతి
ప్రతాపమునోయి భావములో దలపోసి సక్రమతో। కతియును నికెత్తునుండు మాలి
కాస్త్రకముల్ శరి మధ్యముల్ తురకిలు। బనుమగ పిట్టలో నడుమ యక్షరముల్
గుణింప పేరగున్॥

ద్విరదం - అఘుడు - పినాకి - సాయకం - ముసురం - సంధి.

మ॥ సుదతీ నీప్రభు పేరు జెప్పుమనుచున్ సువ్యక్తమౌ బుద్ధిచే। ముదిమున్
మాధవు వాహముల్ మేఘురిపున్ గా గేహమున్ మంగళుడు। ప్రవిరంబున శ
శిని క్రొద్దవర్ణములు గాంభీరించి వేవేగనె। మ్మదిమధ్యస్థితి వర్ణ వ్రాసి చమ
వన్ మన్నాథు నామంబగున్॥

మునాంక - విరాజు - విమలి - వణిజు - ఫరాజు - సాయకం - ఉడుపు

చ॥ నయముమున జెప్పుమంటి హరినామము చాతకముల్ ఫలంబు రేలో। ద్వ
యితనయా మనోహరుని చాపము శృంగములాంగలిన్ సుభావయుతము
గాగ పినిన త్రివర్ణములచే ముగ వ్రాసి వానిలో మయుమునను న్నవర్ణములుమా
నకుగూర్చిన వారి పేరగున్॥

స॥ మీనాక్షి నీప్రభు పేరేమి యన్నను చాతుర్యమెసగ నానార్థబల కే।
నక్రింబు హేమంబునగ ధాముపుప్పొడియబ్బురంబేసుగు యాజిపడమనన్న
టకి జూడ మూడేసి యక్షరంబులుగల మూడు నామముల నేర్పరచి జూడ। నా
నాథు పేరుకు నడిమివర్ణంబులు సరయుచి జెప్పతి తెలిసికొమ్మి। యనుదు నా
నాతి బలికెను నతిశయముగ। సత్త్రినామము గలవాడు యాతడనుచు। వం
చనయు లేక బుధు లెరిగించలేని। వారికే నా చరించెడ వందనములు॥

సీ॥ మాధవినీవునామగని పేరడిగేవు చెప్పవచ్చునటమ్మసిగ్గువదలి। మాధవినీవునా మగని పేరడిగేవు చెప్పవచ్చునటమ్మసిగ్గువదలి। మాధవినీవునా మగని పేరడిగేవు చెప్పవచ్చునటమ్మసిగ్గువదలి। చెప్పకతీరదా శేషశయనుని పేరుచెప్పెదవినవమ్మ సిగ్గువదిలి। సిరియువృక్షంబురారాజుసాధురగ్ని। రమరరజితాద్రి కేకియు నావతునను। రెండుమూడేసివర్ణంబులమర మధ్య। మధ్యమాక్షరపఙ్క్తి నా మగని పేరు॥

గీ॥ సిరియు వృక్షంబు ధనపతి పరిమేశంబు। ననలుడసురయునుపవనం బసింగునావ। నంచుమూడేసివర్ణంబులమరుశబ్ద। మధ్యమాక్షరపఙ్క్తి నా మగని పేరు॥

దీని అర్థము.— వీరభోగవసంతరాయుడు కావలెను.

సీ॥ ఆద్యంతమధ్యమాంతాదిమధ్యంబులో తేటిరకఁసిరాజుదెలియదల్లి। యాద్యంత మధ్యమాంతాదిమధ్యంబులో శివునిల్లువరిచేనుక్షీరధార। యాద్యంతమధ్యమాంతాదిమధ్యంబులో భార్యయు శిక్షంబుబరగపెట్టు। యాద్యంతమధ్యమాంతాదిమధ్యంబులో మారువన్నెయునీటెమంటజోడు। నన్నిటికిజూడ మూడేసి యక్షరములు। మొదలు తుదలను నడితుద మొదలు నడుమ। ప్రాణరక్షణ లతలంచు పాదపములు। పరికరములంచునీ యర్థమరయవలయు॥

అంబలి - గుమ్మడి - ఆవాలు - పొగడ.

సీ॥ అసమాన కోదండు షైనరాజెవ్వడు రాజుపేరిటగల రత్నమేది। రత్నంబు పేరిట రంజిల్లుఋతువేది ఋతువు పేరిటగల రుద్రుడేడి। రుద్రుని పేరిట రూఢిల్లుజగమేది జగము పేరిటగల జంతువేది। జంతువ పేరిటజన్మించుపక్షేదిపక్షి పేరిటగలవృక్షమేది।యన్నిటికిజూడమూడేసియక్షరములు। నామలుపుపంగ మదలెల్లనామలగును। జెప్పనాతడుభావజ్ఞచక్రవర్తి। చెప్ప లేకున్ననగుమనేచిన్నినగవు॥

శ్రీరామ - మగువ - వసంత - శాంభవి - స్థిరయు - యేనుగు - గోరింక - కదంబ.

సీ॥ శ్రీరామునకు సీత చెలగియొచ్చటనుండు నారాము డేటికి నడ
వికేఁగె। నేగినమారీచు డేదిదాల్చుచువచ్చె నెసఁగి చైత్యుని రాము డెచ
టజంపె। సుగ్రీవుఁడారాముఁజూచి యేమనిపల్కె వాలి రామునిచేత నేల
జచ్చె। లంక నేరీతిని బొంకమఁడంచెసుబ్రజల నేటికి తెంచు బ్రబలజేసె।
నన్నిటికి జూడ మూఁడేసి యక్షరంబు। లీవలావల జూడంగ నేక విధ
ము। సన్మతిగ జెప్పు భావజ్ఞచక్రవర్తి। చెప్పలేకున్న నగ్గుమనే చిన్నినగవు॥

సీ॥ రాము డెవ్వారితో రావణుసంగ్రించె పరవాసుదేవుపట్టణ మదే
ది। రాజమన్నారుచే రంజిల్లు శరమేది వెలయ కానుకపంటివిత్తదేది।
యులరంభకొప్పులో నలరుపూదండేది సభవారి నవ్వించు జాణుడెవ
డు। సీత పెండ్లికోరి చేసిన ధనువేది శ్రీకృష్ణు డెచ్చోట జెలగుచుండు।
నన్నిటికిజూడ నైదేసి యక్షరంబు। లీవలావల జూడంగ నేకవిధము। స
న్మతిగ జెప్పు భావజ్ఞ చక్రవర్తి। చెప్పలేకున్న నగుమనే చిన్నినగవు॥

తోకమూకతో- రంగనగరం- లకోరకోల- జంబీరబీజం- మందారదామం- వికటకివి-
పంచాస్యచాపం- నందసదనం.

సీ॥ రాజులకేటువంటి రత్నముప్రియమయ్యె కాయలేచెట్లవికరులు
మింగు। నీశ్వరుండెవ్వాని నెచ్చోట ధరియించె జారుడేవేళ నెవ్వా
నిగోరు। నెన్నెన్ని దినములకే తెంచుపున్నమిజనయిత్రి పుత్రినేజూడమో
సె। బంధువులెవ్యోడబలసియేతెంతురు యాతకాడెంమన భేతిజెందె।
నన్నిటికిజూడ నైదేసి యక్షరంబు। లీవలావల జూడంగ నేకవిధము। స
న్మతిగ జెప్పు భావజ్ఞ చక్రవర్తి। చెప్పలేకున్న నగుమనే చిన్నినగవు॥

వెలగలవె- నెలతలనె- నెలనెలనె- కేకులకే.

సీ॥ మనుజునియాకారమహిమకు మొదలేది నగవైరివైరికినగరమేది।
రాముడు గాచిన రాక్షసపక్షేది శిఖికర్ణమూరించు చెల్వమేది। పంచబా
ణునిపింటబరగినరుచియేది గిరిజాపతిభుజించుగిన్నెయేది। నయనాంగిరి

ఘృతనలువొందుచెలువేది చెలగిమాసముగాచుచెట్టేది। యన్నిటికిజూడ
రెండేసియక్షరములు। యాదులుడుపంగతుదలెల్లనామలగును। సమ్మతి
గజెప్పభావజ్ఞచక్రవర్తి। చెప్పలేకున్ననగుదు నేచిన్నినగవు॥

తల - లంక - కాకి . కత్తి - తీవు - పురి - రెప్ప - పత్తి.

సీ॥ నక్షత్రవీథికి నాథుండు యెవ్వాడు రంగైన గుడిలోన లింగమేది।
నాహాసంబులమీద వన్నెకుపేరేది దేవతాఋషులకు దింకయేది। నరకా
సురునిగన్న నాతినామంబేది పొలతిచక్రదనంబు బోల్పనేది। తల్లికికడ
బుట్టు తనయునిపేరేమి బింబంబుగప్పెడి పేరదేది। యన్నిటికిజూడరెం
డేసి యక్షరములు। యాదులుడుపంగ తుదలెల్ల నామలగును। సమ్మతిగ
జెప్పు భావజ్ఞచక్రవర్తి। చెప్పలేకున్న నగుదు నే చిన్నినగవు॥

శశి- శిల- లక్క- కండ- ధర- రంభ- భీమ- మబ్బు

సీ॥ జనులకు కవచంబు సమరమందెయ్యది గుహునకు ప్రియమైన
గుట్టమేది। కుర్తునబరగెడి గురువాక్యమెయ్యది శిశువుల వృద్ధికి బోసగు
నెద్ది। యామోదమనియెడి నామమేమందురు యనికిపట్టనియెడి యుడు
పవేది। గాజుల రాజుల రత్న్యం బదెయ్యది మందువేసవిగాయు మాహిజ
మేది। చెలగు రెండేసపదముల కెలమిజూడ। నుత్తరంబేకవచనమై యుం
డవలయు। సమ్మతిగజెప్ప భావజ్ఞచక్రవర్తి। చెప్పలేకున్న నగుదు నే చిన్ని
నగవు॥

సీ॥ దశరథాగ్రసుతుండు శశియనుబ్బుణం బొక పేరులోపల నుండవ
లయు। దిగ్పకాంతకుడు నేత్రంబును మాలయు నొక పేరులోపలనుండవల
యు। వేల్పుసుత్రోవయు వెలయుబ్రసూనంబు నొక పేరులోపలనుండవల
యు। కనకంబు కార్పాసమొనరమహీజంబు నొక పేరులోపల నుండవల
యు। దీనియర్థము దెలియగబూనుకొనుచు। మదివిచారించిపమన్నైనమా
సములను। సమ్మతిగజెప్ప భావజ్ఞచక్రవర్తి। చెప్పలేకున్న నగుదు నే చిన్ని

నగవు॥

రామచంద్రపురము - రుద్రాక్షమాల - దేవదారుపుష్పము - హైదివత్తిచెట్టు.

సీ॥ పసుగుసింహంబు నెలనాగయునుగూడి యొకమాటలోపలనుండ వలయు। రారాజురతిరాజు రాజరాజునుగూడి యొకమాటలోపల నుండ వలయు। పక్షియువృక్షంబుపాషాణమునుగూడి యొకమాటలోపల నుండవలయు। ఫణిరాజుఫణివైరిఫణిభూషణుడుగూడి యొకమాటలోపలనుండవలయు। దీనియర్థము దెలియగఁజూసుకొనుచు। మదివిచారించిపమునైన మాసములను। సన్నుతిగఁజెప్పు ఖావజ్ఞచక్రవర్తి। చెప్ప లేకున్న నగుమ నేదిన్ననగవు॥

౧ నాగకేసరాలు- ౨ ౩ పిట్టకేపరాయి- ౪

సీ॥ అచ్చర యంగనయని లాశ్వమునుగూడి యొకమాటలోపలనుండ వలయు। లచ్చియేసుంగును లావణ్యపతిగూడి యొకమాటలోపల నుండవలయు। వెన్నెలమల్లిక వేలమకరియునుగూడి యొకమాటలోపల నుండవలయు। మంత్రియునగ్నియుమడుగును యొనగూడి యొకమాటలోపలనుండ వలయు। నీపదంబుల దెలిపిననిప్పుడేను। బ్రస్తుతించెదనానార్థ పదవిదుల ను। దెలుప లేనట్టివారినిధీరులనుచు। బలుకకుందురు పరిహాసకులు ముద మున॥

సీ॥ రజకకవాటముల్ రహిందప్పియుండుట కేమి హేతువో దాని నెరు గవలయు। యిల్లను శేషువుహీనమై యుండుట కేమి హేతువో దాని నెరుగ వలయు। పాలిచ్చు మొదవును బకపక్షిహీనమైయేమిటనుండెనో యెరుగవ లయు। సస్యంబునుస్మరిసంతోషవర్జమైయేమిటనుండెనో యెరుగవలయు। దీనియర్థంబు జెప్పిన దేసికునకు। నెలలు పండ్రెండు పురసతు నేర్పుతోడ। సన్నుతిగ జెప్పు ఖావజ్ఞచక్రవర్తి। చెప్ప లేకున్ననగుమ నేదిన్ననగవు॥

పుతకలేక - కప్పలేక - చ్యాపల్లే[illegible] వానకు.

సీ॥ కొమ్ములుగలవని కోపించిపాడవమ కట్టిబంధించినగ దలకుండు। నీ
నముపార్లమయెన్నాళ్లకైనను బంధంబువేసినపాలుగలవు। మేతకాసించ
దు మేఘుంబులోనీళ్లు కావలెనను మండుకడుపునిండ। తనకడుపునిండినదా
రిద్ర్యములుబాపు బహుజీవరాసులు బ్రతుకవచ్చు। దీనియర్థంబు దెలియ
కవిరిరినరులు। మరివిచారించిపద్మనైమమాసములను। సమ్మతిగజెప్పభా
వజ్ఞచక్రవర్తి। చెప్పలేకున్ననగుదు నేచిన్ననగవు॥ చెరువు.

సీ॥ రాజీవనేత్రినీరాజ్యమెక్కడిదన్ననొకచేతకొప్పువెంట్రుకలుజూ
పె। పద్మాయతాక్షినీపట్టణంబేదన్న నవ్వుచునొడ్డాణనడుముజూపె। బిం
బాధరోష్ఠి నీపేరేమిచెపుమన్న సొగసైనశుకవాణి మొగముజూపె। నిం
దీవరాక్షినీకెవ్వడు విభుడన్న తనవ్రేలి ముద్దుటుంగరముజూపె। విడిదిచె
పుమన్నబాలిక్షనడుముజూపె। కులముచెపుమన్నమరుకేళిగృహముజూపె।
తరుణిరమ్మన్న బుగ్గలుగరచిజూపె। భళిరవినవయ్య జారస్త్రీప్రౌఢతనము॥

సీ॥ ఎలనాగ నీదేశమేదేశమన్నను చెలివంగమానొక్కచేతజూపె।
భామరో నీవున్న పట్టణంబేదన్న చంద్రునిగూడి పాషాణమనియె। నిందీ
వరాక్షి నీ యిల్లెక్కడన్నను తలనీరు మోసె నత్తరువుకింద। నేజాతి కో
మలి యెరిగింపు మన్నను యేటిలోరెల్లు యిసుగవుచ్చె। నింతినీకుపిలువ
యెంతనియడిగిన చుక్కజూపి నుదతిసున్నజుట్టె॥

సీ॥మగువ నా మరదలా మారుతల్లివినీవు వరుసజెప్పవుగదె వదినగా
త। అత్తబిడ్డవునీవు యనుగుచెల్లెలవైతె మనకువావులు గలవె మనుమరా
లు। గారాపునాబిడ్డ యేరాలు మరదలా నా కూతురవు గదె నాతి నీవు।
మాయత్తతమ్ముని మరదలు వదినెవా దాని పిన్నత్త నా మేనవదిన।తల్లి పె
న్నత్త కోడలు తల్లిరావె। మారుటత్తకు మరదలుమనుమరాల।యనుచు వి
జ్జోడు వావులు బెనసి కలిపి। యొక్క వావిని వరుసగా లెక్కజెపుమ॥

సీ॥ ఇల్లాలు మనుమరాల్కైరితి యాయనో మనుమరాలికియెల్లమా

మయయ్యె! మామ యేవానిని మరదినై యుండునో మరదియెందుకు గూర్చి మనుమడయ్యె! మనుమ డేవానిని మరి యల్లుడాయెనో యల్లుని ల్లాలెట్లు యత్తయయ్యె! అత్త యేవానిని ఆయెను కూతురు కూతురు స రియెట్లు కోడలయ్యె! దీని యర్థంబు జెనులకు దెలియరాదు! తెలియ వ చ్చిన కవులకు తేటపడును! జలజహితరంగ సారసచంద్ర నిన్ను! వర్ణిన లుశాయలేరెంత వార్లైన॥

సీ॥ హరినీవనాకారి యాలి పరాచారి కూతురు వ్యభిచారి కొడుకు కారి! యమ్మనిర్దయకారి యబ్బసంకిలికారి యత్తపగాధారి యక్కమా రి! మరదలు శుభచారి మనమడు జడధారి మరిది క్షీణాకారి మామమ్రా రి! వదినె నిర్దయకారి వాజిపక్ష్యాకారి భటుడు మర్కటరూపి పడకక వారి! చూడు నీమర్మమెల్ల నే నాడుదాన! నేడు నన్నేలి సిగ్గు కాపాడు కొమ్ము! సరసదరహాస ద్వారకాపురనివాస । మదనగోపాల రాధికా హృదయలోల॥

నీవనాకారి. లక్ష్మీదేవి- గంగ. మన్మథుడు- వైకేయి- వసుదేవుడు- భూదేవి- మాయ- - నారదుడు- చంద్రుడు- సముద్రుడు- జ్యేష్ఠాదేవి- గరుత్మంతుడు- ఆంజనే యుడు- శేషువు.

సీ॥ తొమ్మండ్రి మొగుల నెత్తుకపోయె కోడలు చెల్లెలు సన్యాసి జే సుకొనియె! నత్త భూవరుల నెయ్యముమీర జెందెను కూతురు పదకొండ్రు గూడుకొనియె! మరదలొక్కతె మారుమనువుగట్టుకుపోయె నిల్లాలు పా రుగింట్లకేగుదెంచె! వదినెగారును పల్కువానితో వర్తించె మేనత్త భా నునిమీద వలచె! వావులిట్లట్టు జేసితి వన్నెకాడ! తగదు రావయ్య నీజా ణతనము మాని! సరసదరహాస ద్వారకాపుర నివాస! మదన గోపాల రాధికా హృదయలోల॥

౧సరస్వతి, ౨సుభద్ర- ౩భూదేవి- ౪గంగ, ౫ ౬లక్ష్మీదేవి-౭
౮కుంతీదేవి-

క॥ సురలను సురలే మ్రింగిరి। పరగంగా బ్రహ్మవచ్చి భానుని మ్రింగెన్। అరయగ నప్పరి చెంతను। శిరహీనుని శివుడుమ్రింగె చిత్రముగాదే॥

చాపలను చాపలు మ్రింగినవి- మేక జిల్లేడుచెట్లను తిన్నది- ఎలుకపీతను నక్క తిన్నది.

క॥ జలచరము మిడుత మ్రింగెను। లలి మిడుతన్మ్రింగె జలచరంబు భుపినిదా। వలరాజు మ్రింగె రాజును। వలరాజును రాజు మ్రింగె వలనొప్పంగన్॥

క॥ నక్షత్రము పేరిట సతి। నక్షత్రము చేతబూని నాథునితోడన్। నక్షత్రమునకు రమ్మని। నక్షత్రము చేతికిచ్చి ననబోడి చనెన్॥

ఉత్తర అనే చిన్నది- హస్తము చేతబట్టుకొని- మూలకు రమ్మని- భరణిచేతికిచ్చి వెళ్లినది.

క॥ నక్షత్రపతికి దమ్ముడు। నక్షత్రము మగనిమామ నయమలరంగా। నక్షత్రశాయి మాకును। నక్షయ విభవంబులొసగు ననయము బ్రీతిన్॥

క॥ తారాపతిధరసుతుడును। తారాపతి యన్నసుతుడు తారాసుతుడున్। తారాపతి జంపుదమని। తారాలోకించిరపుడు దర్పోద్ధతులై॥

ఉ॥ మామను సంహరించి యొక మామను గర్వమడంచియన్నికా। మామను రాజు జేసి తన మామ తనూజుల కాప్తబంధుడై। మామకు గన్నులిచ్చి సుతు మన్ననునింతికి తాను మామయై।మామకు మామయైన పరమాత్ముడు మాకు బ్రసన్నమయ్యెడిన్॥

కంసుడు- జాంబవంతుడు- చంద్రుడు- పంచపాండవులు- ధృతరాష్ట్రుడు- రతీదేవి- సముద్రుడు- విష్ణుమూర్తి.

క॥ వాసవరవి సోమాములు। వాసవ రవిసోమ సుతులు వాసవసుతులు। వాసవులురవులుసోములు। వాసవరవిసోమసుతునివాకిటభృత్యుల్॥

క॥ ఆకాంతామణి యుపరతి। కాకాశం బౌణకె తార లట్లట్లాడెన్। జోకైన గిరులు కదలెను। భీకరమగు తమము చంద్రబింబము గప్పెన్॥

నడుము- గోళ్లు ముక్కెములు- కుచములు- ముఖము.

ఉ॥ కన్యకు నైదు జంఘలును కన్యకు నేడు విశాల నేత్రముల్ । కన్యకు నాల్గు కన్యాస్యములు కన్యకు నారుకుచద్వయంబునున్। కన్యకు ద్వాదశాంబరయ గావర మధ్యము గల్గినట్టియా। కన్యకు నీకునుం బదియు గావలె కస్తురి రంగనాయకా॥

మకరం- మీనం- ధనస్సు- కుంభం- సింహాం- మిథునం.

క॥ కన్యకు నారు కుచంబులు । కన్యకు మరి నేడుకంళ్లు గణుతింపంగా। గన్యకు నాలుగుబోములును । కన్యకు బండ్రెండునడుము గలదా చెలికెన్॥

కుంభం- మీనం- ధనస్సు సింహాం.

చ॥ పదియది తొక్కరముల్ గలుగువాడని తాయగదా దపించుచు। స్వ్యపకము లేని నాలవదియుం బదిరెండును భంగి మిక్కిలి। న్నెదగము రంగ మూర్ఛిలుచు నేడవదాని వోలంగ ద్రోచి తో।న్మిదికిని నీతు కన్యాసుల మించియు నైపవ కౌసుగల్గియుం।గుమరుగ గుందనంపు పదకొండు చనుంగవ మీరి యుండ నిం।పొదవెడు యారు యెన్మిది మహోగ్రపు బాధను బొందె గాన వే॥ గడలుచుబోయి రెండవది కన్న గడుంమతి గల్గు వాడసు।మ్ముద మొదవంగ నీవిపుడు మూడవవాడవుగమ్ము చెచ్చెరన్॥

ఆ చిన్నది యేలాగు మన్మథబాధ పడుచున్నదంటే- ఉదకము లేనిస్థానమందునున్న ఎలుక పీత- మచ్ఛము యీ మోస్తరున తుల- ధనస్సు- సింహాం- కుంభం- కన్య- వృశ్చికం- వృషభం- మిథునం-

ఉ॥ రాజిత కీర్తిశాలియగు రాయని భాస్కరు వేడ బోవగా। నాజికి నిట్లనున్ బరునియాలికి నిట్లను నర్థికిట్లనున్ । దేజము పెంపు లేని కడు దీనుని హీనుని వేడ బోవగా। నాజికి నిట్లనున్ బరుని యాలికి నిట్లను నర్థికిట్లనున్॥

ఒక కవీశ్వరుడు వచ్చి కవిత్వంబు చేత నౌనంటే శ్లేషించి చేతితో చెపుతావా అనియడిగితే జేతితో చెపుతానని- గొప్పవారిని యుద్ధమునకు యాచిస్తే రమ్మనిన్ని- అన్య స్త్రీ యా

చిస్తే వద్దనిన్నీ- దానమునకు యాచిస్తే యిస్తాననిన్నీ- శౌర్యవాడిని యుద్ధమునకు యాచిస్తే వద్దనిన్నీ- అన్యస్త్రీ యాచిస్తే రమ్మనుమనిన్నీ- దానమునకు యాచిస్తే యిచ్చేదిలేదని యీ పోస్తరున చేతితో అభినయిస్తూ చెప్పినాడు.

ఉ॥ నూతి జలంబులోన పదునూరు శిరంబున నెద్దు మేయగా। నాతి పయోధరంబుతుద నల్లన వెన్నెల గాయుచుండగా। కోతికి పిల్లికూనకును ఘోరపు యుద్ధము గూడుచుండగా। యాతపు కొమ్ముమీద నొక యేనుగు సింహము వేటలాడుగా॥

ఉ॥ మఱ్ఱి తుదాకుమీద నొక మత్తగజంబును మేత మేయగా। నిట్టులు నేరుపూచుకుని యెండిన చేనును మన్నబోవగా। గొట్టెను గొట్టెగొట్టెనట కొమ్ములుగాడిదె మొట్టబెట్టగా। నల్లులుబండిమీద నొక నాలుగు నూతులు యుండగాంచితిన్॥

క॥ లోకములోపల నొకసతి। భీకరముగ జలధులన్ని పిడికిట బట్టెన్। కాకొక్క కొండ మ్రింగెను। యాకాశమునక్క కరిచెనమరులు మెచ్చన్॥

గీ॥ వంగతోటనుండు వరిమళ్లలోనుండు। జొన్నచేలనుండు ఛోద్యముగను। తలుపుమూలనుండు తలమీదనుండును। దీనిభావమేమి తిరుమలేశ॥

గీ॥ మొదట నూరుగాయ యెదిగినవంకాయె। ముదిరిన నెనమంద్రు మోతకాయె। చూచురాజులకెల్ల చూడవేడుకలాయె। దీని భావమేమి తిరుమలేశ॥

పాలకీహాంగు.

మత్తకోకిల॥ సామజంబునల్పుగాదు షట్పదంబు తెల్లనా। మామకూతురాలుగాదు మాల్లుబోతు సింహమా। పాముకాటు విషము లేదు పట్టపగలు చీకటా। రాము వేటు సూటికాదు రావికల్పవృక్షమా॥

గీ॥ చనిన వెనుకను రాకుండు జంటలెవియొ। వచ్చినను జనక నుండు వ్యవస్థ లెవియొ। మరలవచ్చుచు బోవునామహిమలెవియొ। తెలియ జె

ష్పము దేటగ దెలియఁజెపుఁడి

కీర్తి- అపకీర్తి- పుణ్యము- ... కలిమి- లేమి.

గీ॥ ఇంట నుండును ... నెవ్వియు వియ్యొ। వెంటనుండును నెవ్వి
యో వేరుగాక। తప్పకను ... లయును తక్షణంబె। విమల మతులైన వి
జ్ఞాన విబుధులార॥

కలిమి- లేమి- పుణ్యము- పాపము.

ఉ॥ భండనభీము నీయెుమట పారక నిల్చిన శాత్రవుల్ బృహాన్మండ
లపుండరీక హరినాకనివాసులుపారినర్ బృహాన్మండలపుండరీక హరినా
కనివాసులు చచ్చినర్ బృహాన్మండలపుండరీక హరినాకనివాసులు చిత్ర
మిట్లగున్॥

క॥ సున్నంబడిగిన నొకసతి। కన్నుల నెర్రంగజేసి కడుఁగోపముతో।
సున్నంబిమ్మగొ కొమ్మని। చన్నులపై పైటదీసి చయ్యన జూపెన్॥

పైటదీసి ముత్యాల హారము చూపించినదని తాత్పర్యము.

క॥ సుభటుడు భటుడును హరి హరి। నిభమిభము రథము రథము
నెదిరించెనయా। రభసమిది యేమిచెప్పను। నభమున గిలెన్ పుడమి గుంగె నగములు పగిలెన్॥

॥ బావయనుమరిదింగనియా। యావులలోనొకటిటెన్ను యనగాన
పుడే। యావనియడిగిన వాక్యము। గావలయుం భాషలైదు గానొకపద
మున్॥

ఏలిపరాబావా- ఏ-రమ్ము- మహారాష్ట్రభాషలో. అప-రమ్ము- తురకములో. రా-రమ్ము
తెలుగులో. బా-రమ్ము- కన్నడములో. వా- రమ్ము- అరవములో.

గీ॥ జలములందునునీను జలచరసిరిలేమ। పట్టిచుట్టి జీవబాధజేయు।సా
గుబేగురీతి సారసునేయనా। దీనిజెప్పరయ్య ధీరమతులు॥

నదులయందుండు అగుడు.

గీ॥ తలపజననములవా్రితకోతలకు నెల్ల । వలనుపఘురంగుగలరసావర్తి
-లంగ । నల్లయుద్యోగగృహములె యాలయములు । గాగదనరారు కవుల
సంఘములు మెచ్చ॥

శిరాబుర్రి.

గీ॥ పక్షములనుబుట్టుపక్షిరాజనము । పంటినోరున్న దండుఫణియుగా
దు । కర్ణనూందు వెలయుఘనభూషణముగాదు । కరమునందునాడు కడి
యంబుగాదయా పెద్దవారికెపుడు జెరుపు జేయు । జీవనంబులిడునుజీవుం
డుగాకుండు దీనిభావమేమితిరుమలేశ॥

కింటు.

గీ॥ చీరెగట్టి రాత్రి సిగ్గునవదిగుండు । పగలు చీరె విడచి పనులు చే
యు । చేడె కాదు గానిచేవాడికేనయా । దీనిభావమేమి తిరుమలేశ॥

సూరకత్తి.

గీ॥ పాదంబులెనిమిది పరగ కొమ్ములు నాల్గు । నద్దముగను నడుచు న
సురగాడు । శిరము తోకయు లేదు జీవంబు దనరుసు । దీనిభావమేమి తి
రుమలేశ॥

ఎలుకపీత.

గీ॥ కాళ్లు చేతులిల్ల కడుపు కొంచము గాదు । కంట రూడు గుడుచు
కలహకంఠి । అంటిన మొరబెట్టు నదియేమి చోద్యమో । దీనిభావమేమితి
రుమలేశ॥

మృదంగము.

గీ॥ తలయు తోకయు గలిగి చెరగు నాలుక లేదు । కండ్లు రెండుగ
లవు గానగావు । పట్టిమూదినంత ప్రాణంబు లేదయా దీనిభావమేమి తి
తిరుమలేశ॥

పాముహూసము.

గీ॥ చూడ నిర్జీవంబు జూస్తే భ్రమింతురుగాని । కళ్లు వున్నవిగాని ప

ళ్లులేవు। వాతిమున్నదిగాని వర జిహ్వ లేదయా। దీని భావమేమి తిరుమలేశ॥

పాముకూసన.

గీ॥ దేహమెల్లకండ్లు దేవేంద్రుడునుగాడు। నరవాహనము లేక నడచిపోడు। తనకు ప్రాణములేదు తగిలిజీవులజంపు। దీని భావమేమితిరుమలేశ॥

వల-

గీ॥ ఒంటసారములేదు యొడలెల్లనిండెను। పళ్లు వేళి జేసివాయిలేదు। తనకు ప్రాణములేదు తగిలిజీవులజంపు। దీనిభావమేమితిరుమలేశ॥

దువ్వెన.

గీ॥ ఆకసమునసుండునదిపక్షియునుగాదు। తోకగలిగియుండు మేకగాదు। తాడుగలిగియుండు తలపయెద్దునుగాదు। దీనిభావమేమితిరుమలేశ॥

గాలిపడగ.

గీ॥ రాతిమీదమాను రాపాడుచుండంగ। మానుమీద వేళ్లు మలయుచుండు। వేళ్లమీదనీళ్లు వెదజల్లినట్లుండు। దీనిభావమేమితిరుమలేశ॥

గంధపుసాన.

గీ॥ కాళ్లుగలిగియుండుకదలదట్టిట్టును। నోరు లేదు పెక్కునీరుద్రావు। తనకుప్రాణిలేదుతరువులభక్షించు। దీనిభావమేమి తిరుమలేశ॥

గంధపుసాన.

గీ॥ మూడుకాళ్లమొసలి మూతిపండ్లును లేవు। లేవబట్టకున్న లేవలేదు। కాలవశముచేతకర్రలభక్షించు। దీనిభావమేమితిరుమలేశ॥

గంధపుసాన.

గీ॥ ఒకనికొంటికాలు నొనరకన్నులురెండు। తలకుశిఖయుగలుగుత

పసిగాడు। రాజసభలలోనరంజిల్లుచుండుసు। దీనిభావమేమితిరుమ లేశ॥

కత్తిగంటము.

గీ॥ గ్రామసుకాలవేళ మహిలోననొకజాణ। ప్రాని తిరుగుచుండుపొందుగాను। కాలసున్నమాను కడురమ్యమైయుండు। దీని భావమేమి తిరుమ లేశ॥

పాముకోళ్లు.

గీ॥ మగడు క్రిందనుండు మగువతా పైకెక్కు। భోరుకలిగిలరుగుముద్దరాలు। కారువస్తువులనుఘనులారగింతురు। దీనిభావమేమి తిరుమ లేశ॥

తిరగలి.

గీ॥ కాళ్లడన్నగనిచ్చు కౌగలించగనిచ్చు। పైకిప్రాకిచనులబట్టనిచ్చు। కారుసారమెల్ల ఘనులు ద్రావుదురయా। దీనిభావమేమితిరుమ లేశ॥

తాటిచెట్టు. కల్లు.

గీ॥ కాయమీదమానుకడురమ్యమైయుండు। మానుమీదలతలుమలయుచుండ। లతలమీదవేళ్లు నుత నాట్యమాడును। దీనిభావమేమితిరుమ లేశ॥

వీణ.

గీ॥ అష్టబాహులలరు నది రక్కసియుగాదు। వెలయుజన్నిదంబు విప్రుగాడు। తోకనుండు చెవులు దీర్ఘహధ్వనిచేయు। దీని భావమేమి తిరుమ లేశ॥

ఏకులరాట్నము.

గీ॥ ఎద్దునెక్కి తిరుగు నీశ్వరుండునుగాడు। నలుమొగములుగలవు నలువగాడు। గర్భయుగము నెగడి కడుభ్రమింగుధాన్యంబు। దీనిభావమేమి తిరుమ లేశ॥

గోనె.

గీ॥ నాగరికుడు సజ్జనకుల్యోత్కృష్టవుండు। నీశుమాటికి నెద్దునెక్కి తిరుగు

ధరణి నిరుమొగములు. ధాన్యములను మ్రింగు। దీనిభావమేమి తిరుమలేశ॥

గోనె.

గీ॥ దాటుకోలగజ్జు దాల్లఁ గుఱ్ఱముగాదు। మెడను నలుపుగలదు న్వా
డుడుగాడు। యిల్లుగట్టనిలుచు నిల్లాలుగాదయా। దీనిభావమేమి తిరుమలేశ॥

ఊరపిచ్చుక.

క॥ ఆకాశ గలసియుండును। ప్రాకటముగఁ బుష్పించదె ఫలముగ నా
స్తిః। పైదినుసుకడికాచును। దీనిభావమేమి తిరుమలేశ॥

తాటియాకుగొడుగు.

గీ॥ జన్మకాలమందు జన్మించు పర్ణముల్। వలపఁ బుష్పించదె ఫలము
లేదు। మారుపర్ణమిడని మరివృక్షమేదయా। దీనిభావమేమి తిరుమలేశ॥

తాటియాకుగొడుగు.

క॥ ఇనుజూచిన వికసించును। మునుకొని శీతాంశుజూచి ముకుళించు
నయా। యనయగ కమలముగాదిది। పనిబడి ముఖ్యముగనుండు పాంథు
లవద్దః॥

గుడ్డగొడుగు.

గీ॥ మెట్టమీదనుండి మేతకు దిగదెప్పు। నియ్యపట్లఁ గావి తేలుబడును।
ఈ కలె కానియుంత మాంసము లేద దీనిభావమేమి తిరుమలేశ॥

పశువుగుఱుక్ర పాలపొదుగు.

ఉ॥ ఊసులబట్టి గాదిగివి యున్నతమైన కుచద్వయంబుపై। జీరెదొ
లంగజేసి తడిజేసి చనుంగవబట్టి పొక్కఁగా। గోరిన కోర్కె
మలినావల సాగనంపెని। సారము దెల్పుడీ సురత సౌఖ్యమెఱింగిన జాణ
లందఱుః॥

మేకపాడుగున పాలు పితకడము.

క॥ రాతిరిబైనము నడచును। చేతను దాగోలబూని జిగిబిగిదిరుగుః।

వాతనొకముద్దవేయ నతీతముగా నోరు దెరచు దిరుమలనాథా॥

కుమ్మరసాన.

క॥ కరచరణంబులు గలిగియు। కరచరణవిహీనుచేత గడు మర్దలు
డై। జలచరుడు బట్టుబడెనని। శిరహీనుడు జూచినవ్వె జిత్రముగాదే॥

కప్ప. పాము- పీత.

క॥ నేలంబడిపొర్లాడుచు। గాలికి నోరావలించి గ్రక్కున గ్రింగున్।
వాలించుచుండుమంటల। నాలస్యము లేక దాని నమరగ జెప్పుడీ॥

తిత్తిగడ.

గీ॥ మూడుశిరములుండు ముదమొప్పపదికాళ్లు। నలరు మూడు తోక
లారుకన్ను। లరయనాలుగుకొమ్ములలహస్తములు రెండు। దీని భావమేమి
తిరుమ లేశ॥

అరక.

క॥ పదికాళ్లు నారుకన్నులు। వదనంబులుమూడు మూడువాలంబుల
తో। బమునైనచోటదిరిగెడు। నిదిచెప్పనవారు పెద్దలీసభలోనన్॥

అరక.

మత్తకోకిల॥ చుట్టుదిరుగును రెండుమూతులు జూడ నాలుగు కన్ను
లున్। నట్టనడుమను రెండుతోకలు నడుచుయెన్మిదికాళ్లనన్। గట్టుపుట్ట
ల మెట్టమిర్త్రిల గాడిగా బెకలించెడున్। బట్టుగాగని దీనిభావము బండి
తులు వెలయింపుడీ॥

అరక.

క॥ ఉడికియునుడకనిదొకటి। వడినుడికినదొకటియచ్చు పచ్చిదొక
టియున్। గడునమలనందమౌనది। వడిదీనిని జెప్పవలయు వరసరసులిలన్॥

పోగచెక్క- సున్నము- తమలపాకు.

క॥ ఇలవృక్షులతలబుట్టిన। చెలియలుముగ్గురును గూడి చెలగుచు వేటన్।

తలవాకిట రమియుండిరి। తలపగ త॰ ॰ రక్తధారలుగురిసెన్॥

సున్నము- పోగచెక్క- తః

క॥ శ్రీపక్షిరాజగమనున। కాపట్టు, దూప నగు భరమునకున్।
రూపింప నుభయభాషల। జూపుండొక పేట చోద్యము మీరన్॥

వీశగుండు.

మ॥ రమణుం డుండెడు చోటికిన్నకియచే రంజిల్లుపుష్పావళిన। ద్విమ
లంబైన పసెండి పెట్టెనిడి విస్తీర్ణంబుగా దానిపై। గ్రిమ మొప్పన్నణ చం
డ కాథవు జగత్ప్రాపనోద్భవున్నం పెగ। న్సుమబాణాంగి లిఖించిపంపె నుద
లో జోద్యంబు రెట్టింపగన్॥

వెన్నెలలోది తామరమొగ్గ- సర్పమును వ్రాయడము వాయువును రాకుండాను. సాంబ
మూర్తిని వ్రాయడము మన్మథుడు రాకుండాను. ఆంజనేయులను వ్రాయడము సూర్యుడుద
యించకుండాను. సంపగి పుష్పను వ్రాయడము తుమ్మెద రాకుండాను. ఆంజనేయునుని వ్రా
యడముకు రెండోర్థము నాయొక్కయావ్వనము యీలాగున కాపాడుకుంటున్నాను నీవు
బ్రహ్మచారివాయెనని సూచన నిమిత్తము.

క॥ సతికైదుముళ్లు గలవట।పతి చేతను రెండుముళ్లు బడిమి నిపీడెన్।హి
తమునవొకముడివీడెను। రతిసేయగ రెండుముళ్లు రమణికివీడెన్॥

రవికముడి- పోకముడి- మనస్సుముడి- కొప్పుముడి- బొమముడి.

క॥ కమలా కమలా మోదిత। కమలా కమలావతంస కమలా కమ
లా। కమలాకమలాన్వయవర।కమలాకమలాస్య రాధగాన రెయిచటన్॥

క॥ కమలాకర కమలాకర। కమలాకర కమలకమల కమలాకారా।
కమలాకర కమలాకర। కమలాకరమైన కొలను గనిర కాంతల్॥

క॥ విషధరనుత విషధరసుత। విషధరనుత విషధరాంత విడుధర విను
తా। విషధరసుత విషసుషపతి। విషధర విషవరదనిన్ను వేమరుదలతున్॥

క॥ గంగం దరంగ రవమెస। గంగంబ్రవహించు నిన్ను గంగనుగొ.

వియే। గంగను బురములనెల్లన। గంగల నిర్జరులపురి తగం గనుపట్టెన్॥

క॥ లోలాలిలాలి లీలా। లీలా లీలాల లేల లీలలు లలులే। లోలో లై లాలలలో। లీలాలోలాలు లోల లేలూ లేలా॥

గీ॥ నాని నీనాను నేనును నానినాను। నాన నేనును నిన్నాననినున్న నన్ను। నెన్న నున్నను నిన్నెన్న నున్న నాన। నిన్న నేనన్న నున్న నన్నె న్న నన్న॥

సీ॥ రాజనందనరాజ రాజాత్మజులు సాటి ధరణి నన్నయవేము ధరణి పతికి। రాజనందనరాజ రాజాత్మజులుసాటి ధరణినన్నయివేమ ధరణిపతి కి। రాజనందనరాజ రాజాత్మజులుసాటి ధరణి నన్నయవేమ ధరణిపతికి। రాజనందనరాజ రాజాత్మజులుసాటిధరణి నన్నయవేమధరణిపతికి। భావ భవ భావసత్కళా భావములను। భావభవ భావసత్కళా భావములను। భా వభవభావసత్కళా భావములను। భావభవభావసత్క ళాభావములను॥

ఉ॥ రాధితరాధిరాధి రథరాధిత ధీదితపూర్వనీయ సాంద్రాధిత నా ధినాధి తరదారిత రారితరారిరైరి సుచార్థిత నా ధ నాయతర చారిత కూరిత వారితాంబు విస్ఫూర్థిత సాధులోక నుత పూరిత రాజిత పూ ర్వశేఖరా॥

చ॥ తనతన తాహితాహి యహితార కిమాల కలాలచంచరీ। జవ జవ జాలజాల నహిజాలక వాలకపీలచుంబినీ। కవకవ కావకావశుకకా హిత కాహిత లోకసుందరీ। నవనవ నావనావని వనాహితనాహితపూ ర్వశేఖరా॥

క॥ జలకలకలకులకులకుల। జలదకలక జలజములుకజలమాలకపరో। ఫలనిలవలలన యలసాత్పలదాయక ఫలిత లలిత పూర్వవివేకా॥

చ॥ శరశర కాండకాండ హరిచందన చందన నాగనాగ సుందర

ధర చంద్రచంద్ర శ్రిత నారద నారద తారతార భూ। ధరధగ రాజరా
జ హయదానవ దానవ కాశ కాశ సుత్పురిపురమారిమారి హార భూధ
రిభూధరి కాలకాలహో॥

క॥ మంచివి కుంచెడు శనగలు। మంచముపై నెండబోసి మరచితి న
క్కా। మించెనువర్షము గురిసెను। గుంచములోపోసునక్క పిల్లి కూనలు
బెట్టె॥

మంచివి కుంచెడు శనగలు మంచముపై నెండబోసి మరచితిని, అక్కా మించను వ
ర్షంగురిసిన కుంచములోపోతును అక్కా పిల్లి పిల్లలు పెట్టినది

సీ॥ భుజగలోకాధిశ భోగితల్పశయాన హరిరూపధర మహాపురుష
యనుచు। నతులాబ్జ ముకుటవశోకలితపాదరాజీవ రామార్చనీయ శ్రీరం
గయనుచు। మారీచ మదభంగ మహాత్మ వాయువ్యాస్త్ర శరణసదాశ్రిత నే
త జలజయనుచు। సముద్రగ్రవమార్గ వసరి యోగిసిద్ధాంత కరిరాజవరద
శ్రీకాంతయనుచు॥ దలకు సులుకు నలంగు వెగ్గలుచు బలుకు। సఖులన
యనస్వన శిరోజ చరణ కలన। పవన కందర్ప ఘనహంస జవనతురగ।
భట నట ప్రియ సముదాయ పటిమదోప॥

తాత్పర్యము.

౧ నాయిక సఖులయొక్క నేత్రములు జూచుటచేత వాయుపునకు- అతనికి వాహనము
లయిన లేళ్లను స్మరించుటచేత భయపడుచున్నది- అందుకు సర్పమందు శయనించెడి స్వామి
ని స్మరించుటచేత వాయుపునకును నరసింహరూపమునుధరించిన స్వామిని స్మరించుటచేతలేళ్ల
కును భంగమగును.

౨ నాయిక చెలికత్తెలయొక్క కంఠధ్వని వినుటచేత మన్మథుడును- అతనికి భటులయి
న కోకిలలును తోచుటవలన సులుకుచున్నది- అందుకుసాంబమూర్తిచే వర్ణించబడిన వా
దాబ్జములుగలవాడా యనుటచేత మన్మథునకును- రామునిచే నర్చించబడిన శ్రీరంగనాయకు
డా యనుటచేత కోకిలలకును భంగమగును.

౩ నాయిక చెలికత్తెలయొక్క శిరోజములు జూచుటచేత మేఘమును ఆసమయమందా

దెడి నెమలియును- దోచుటవలన నలిగిపోవుచున్నది- అందుకు వారించునిర్మాణచిన ప్రసిద్ధము
యైన వాయవ్యాస్త్రంగా వాడా యనుటచేత- మేఘమునకును- శరత్కాలంబున మేల్కొం
చిన నేత్రపద్మములుగా వాడా యనుటచేత నెమళ్లకును భంగమగును.

౮. నాయికి చెలికత్తెలయొక్క పాదములు జూచిన హంసలును వాటికిష్టమగు పద్మము
లును దోచుటచే భయపడి పలుకుచున్నది అందుకు అతిశయమగు వర్షకాలమున యోగనిద్ర
నుపొందిన వాడా యనుటచే హంసలకును- శశిరాజునకు వరమిచ్చిన లక్ష్మీవల్లభా యనుటచే ప
ద్మములకును భంగమగును.

సీ॥ ద్విరదంబునడతోడ సరిరాక ముఖభంగ దశనొంది నవ్వుతో దన
రజూచె। గగనంబు నడుముతో బగడెంది మధ్యమాంతముసొంది వేణితో
సమతబూనె। సారసం బంఘ్రితో సరిరాక సావర్ణ్యగతిమాని మోవితో
గదియజూచె। గనకారి కటితోడ నెనమాని నారివేషముబూని మేనితో
సరిగజూచె। దిరిగి సతికింత కుచబాహు సరస నాసికలకు భయమం
ది మొరపెట్టి గతులు మాని। యొరగి ధరగూలి పత్తులై యొకట రెంట।
మూట వాల్గంటితో సరినొనయవయ్యె॥

తాత్పర్యము.

ద్విరదము నడకతో సరిరాక ముఖం భంగమయి- అనగా ద్వి అను అక్షరంపోయి- రదమ
యి - నవ్వుతో సమానం గాజూచెను గగనము నడుంతో విరోధపడి మధ్యమముపోయి అ
నగా గ అనుఅక్షరం పోయి గనమయి- మేఘమయి- కొప్పుతో సమత్వముబొందెను. సారస
ము పద్మం పాదంతో సరిరాక సావర్ణ్యగతమాని అనగా సా అను అక్షరంబోయి రసమయి
మోవితో గదియజూచెను- కనకారి- బంగారపుచక్ర ంకటితో సమత్వమునుబొందలేక నా
రివేషం పూని అరి అను అక్షరంలేని వేషమును ధరించి అనగా కనకరూపంవహించి శరీరం
తో సరిగాజూచెను- తిరిగి తలక్రిందై అనగా రదము దరమై గనము నగమై రసము- సరమై-
కనకం- కనకమై భయమంది- భయార్థకమయి మొరబెట్టెను. అన దరము అనగా శంఖం మొ
రబెట్టెను. గతులు మాని నడవలేక అనగా నగము నడవలేకపోయెను- ఒరగి- ఒరిగిపోయి అన
గా సరము ఒరిగిపోయినదనుట- ధరగూలి- భూమియందుబడి పత్తులై తీగలై ఒకవిధము- రెం
డువిధములు- మూడువిధములచేతను ఆ స్త్రీతో సరిగాకపోయెను.

గీ॥ అతివ కచ నాభి జఘన దేహాననము తమినద రసా లతారాజ

పాదరాగ। రణసనంతమనాదినేత్రి గళభుజ న। ఖోష్ఠకుచవచోదంతము
లుభయగతిని॥

టీ॥ అంబ- స్త్రీయొక్క నాభి. జఘనం దేహం- ఆననం అనంతము- చివర యక్షరం లే
కుండునట్టి॥ తమి, నద, రసా, లతా, రాజ- వీరలను నిరాకరించుచున్నది. నేత్రి, గళి, భుజ,
నఖ, ఓష్ఠం, అనాది- ఆద్యాక్షరంబులేని- మీన, దర, వాల, తారా, జహ వీట్లనునిరాకరించు
చున్నది. కుచం, వాక్కు, దన్తములు- ఉభయగతులన్- రెండుప్రకారములచేతను అనగా
ఆది అంత అక్షరములులేని మీనద, రసాల, తారాజములను నిరాకరించుచున్నది- మీనద
ములనగా చక్రవాకంబులు- తారాజములనగా ముత్యములు.

తే॥గీ॥ అధర ముఖవర్ణ సూన్యంబు లగువకుచము। లాననాకారరహి
త మృణ్యాక్షి మేను। అజ జఘనమండలము హంసయాన కురులు। చరమ
భాన్వితకరములు చానతొడలు॥

టీ॥ స్త్రీయొక్క కుచంబులు- అధరశబ్దంలో మొదటివర్ణంచేత శూన్యంబులు అనగా
ధరములు, పర్వతములు- స్త్రీయొక్క శరీరం- ఆననశబ్దమందు ఆకారం లేనిది- అనగా- నన-
వలెనున్నది- హంసయానకురులు జకారంలేని జఘనమండలం- మేఘమండలం. స్త్రీయొక్క
తొడలు- అన్తమందు- భకారంతోగూడిన కరములు అనగా కరభములు- మణిబంధంమొద
లు- కనిష్ఠాంగుళివరకునుండు చేతియొక్క భాగంబునకు- కరభమనిపేరు.

క॥ విధుకృత కదనము వదనము। మధుకర నికరముల గేరు మగువ
చికురముల్। విధు మధుకర లీలాజయ మధురోక్తులు పిక్కలౌర మధు
రాధరకున్॥

చంద్రుని జెయించిన ముఖంగలది- తుమ్మెదపంక్తిని తిరస్కరించిన కురులుగలది- చంద్రు
నియొక్క సుధారసమునుజయించిన వాక్కులుగలది- వి- విగతమయిన ధు- ధువర్ణంగలి
గిన మధుకరశబ్దమును జయించిన పిక్కలుగలది అనగా మధుకర అను శబ్దములో ధు- అ
నే అక్షరముపోతే మకర అనే శబ్దమాయెను- అనగా మొసలిని జయించిన పిక్కలు కలదని
తాత్పర్యం.

చ॥ సతికుచ వాక్సమత్వ మరిజాత సుధల్గొనబూనివాములై। హతు
లయి వారిజాత వసుధాకృతులూని యుద్వృక్షతంబ ని।ర్జిత రుచిగాంచి

యుం మది నరిత్వము జెందిన చంద్రసేవధి।స్థితిని ముఖాంగముల్ గెలి
చె సీతగదిన్నిట నొంటినోడినన్॥

టీ॥ స్త్రీయొక్క కుచంబునకు వాక్కునకు- అరిజాత, సుధలు సమానంకాహోయి వా
దులై పకారవాదినిగల్గవై హతులయి- వారిజాతవసుధలయొక్క రూపములబూసియు- నేత్రని
తంబములచేత జయింపబడిపోయి తుదకు శత్రుత్వంబొంటి-తుదియందుఅట్టి యనుపేరునుపొం
ది- వారిజాతాని, వసుధాగ్ర స్థైన ముఖమున్ను- శరీరమున్ను వాటిని గెలిచెను యెన్నివిధం
బులనైన ఓడుటయేగాని గెలుచుటలేదు- అరిజాత అనగా చక్రవాకం.

చ॥ అలఘున చంద్రబింబ సమమై తనరారెడు వక్త్రమందులో।
గలసిన నామ భేదములకైవడి నొప్పెడు కప్పుకొప్పుచెక్కులు రదనాం
శుకంబు లవి గుబ్బలకున్ సరిరాకపోయ। చేతులు సరులయ్యెదానివలె
నున్నది చిత్రపుటూరు బోటికిన్॥

టీ॥ ముఖం సాంద్రమయిన చంద్రబింబం వలెనున్నది- అందులో గలసిన నామభేదము
లనగా- ఘనం- చంద్రం-బింబం- నల్లనికొప్పు మేఘంవలెనున్నది చెక్కులు- చంద్రం- కర్పూ
రం లేక వెండివలెనున్నది- రదనాంశుకం అనగా నధరోష్ఠం- బింబంవలె- అనగా దొండ
పండువలెనున్నది- అవి అనగా పర్వతం కుచములకు సరిరాకపోయెను- చేతులు హారంబులా
యెను చిత్రమయిన నూగారు ఖడ్గం వలెనున్నది.

గీ॥ కాంతనెమ్మోము గెల్చు కంజాతములను। కాంత కంజాతములు
గెల్చు కంధరమును। కంధరంబును సమదశంఖంబు గెల్చు। శంఖభావం
బు నయ్యర్ధచంద్రు గెల్చు॥

టీ॥ కాంతముఖం పద్మములను గెల్చును- కాంతశిరోజములు మేఘమును గెల్చును- కం
ఠం శంఖమును గెల్చును- నుదురు అర్ధచంద్రుని గెల్చును.

చ॥ నల శశిబింబ సంపదలణంచు సతీమణి పాణిపల్లవం।బులు నగు
మోము నారు జిగిమోవియు వాక్యములున్ బిసాళిమీ।నులగరిమంబణం
చు నరుణోష్ఠ భుజంబులు నుందయానముల్। నెరుకలు నాసికంబుతగు
నత్తులు నిబ్బరపుం గుచంబులున్॥

నానార్థగాంభీర్యచమత్కారిక.

టీ॥ సతీమణియొక్క పాణిపల్లవములు, నగు యీ రెండును పద్మసంపద నణచుచున్నవి. అనగా పాణిపల్లవం సాదృశ్యం చేత పద్మమును గెలుచుచున్నది- నఖ్య వెన్నెల గాన పద్మ కాంతి నణంచుచున్నది. మోము చంద్రుని సాదృశ్యం చేత గెలుచుచున్నది- అది సర్పం గాన రాహువై చంద్రుని కాంతి నణచుచున్నది- మోవి సాదృశ్యం చేత దొండపండును గెలుచుచున్నది- వాక్యములు శుకములుగాన దొండపండ్లను అణచుచున్నవి. అరుణోష్ఠయైన స్త్రీయొక్క భుజములు సాదృశ్యంచేత తామరతూండ్లను గెలుచుచున్నవి- మందయానం గజం గాన తామరతూండ్లను అణచుచున్నది- నెరుకులు- అనగా కురోజములు సాదృశ్యంచేత తుమ్మెదలను గెలుచుచున్నవి- నాసికం సంపెంగపువ్వుగాన తుమ్మెదల నణచుచున్నవి. కన్నులు సాదృశ్యంచేత చేపలను గెలుచుచున్నవి- కుచములు చక్రవాకములు గాన చేపలను అణచుచున్నవి.

చ॥ మృగధరబింబ సంపదలమీరు వధూటిముఖంబు వేణిచె। ల్వగును నుజూపు కౌను కటియందపుటూరును మోపిపలుకులు। బ్జగుబ్జసాళి చందములబై కొనునంఘ్రిదరస్మితాక్షులు। బిగిచనులున్ భుజంబులును పేర్మి నడల్ కురులంగకంబులున్॥

వధూటియొక్క ముఖమును- వేణి రాహువు గనుక చంద్రబింబముయొక్క సంపద నణచును- నునుజూపును- కౌనును- మృగసంపదనణచును- కౌను సింహామని తాత్పర్యం- కటి- అందపుటూరును- ఘరసంపదను- దొండిలయొక్క సంపదనణంచును- ఊరు- వజ్రాయుధమని తాత్పర్యం- మోపిపలుకులు- బింబ అనగా దొండపండును- అణంచును- పలుకులు- చిలుకలు అని తాత్పర్యం- అబ్జ- పద్మములు- చేపలను- పాదములును- బిగుసగవును- పద్మములను- నగవు వెన్నెలయని తాత్పర్యం- అక్షులు- చేపలు- చేపలను- బిగిచనులు- చక్రవాకములు కనుక చేపలను దినునని తాత్పర్యం- భుజములు- నడకలు- తామరతూండ్లను- నడకలు గజములు గనుక తామరతూండ్లను దినునని తాత్పర్యం- కురులు- అంగకములు- తుమ్మెదలను- అంగకములు- చంపకములని తాత్పర్యం.

చ॥ యువిదమిటారి చన్నవకునోడి గుళుచ్ఛములూనవాచురెం। డవత నుఖూపయుంమొదటవైజగుణంబును వెండిపిగిమె। త్తవడిరజస్థలింపోరగి తాపసబ్రాశ్రయమై యుదాత్తతా। ధివసతియయ్యాశోప్పుము గలంగన జాలకతుష్కుంచనే॥

సుందరిదానియొక్క చనుగవకు సూక్ష్మం. వృత్తగుత్తి- ఛిన్నమై- ఉ- లేనిదై- సూక్ష్మమగుట రెండవశరీరం- నైజగుణమును వెండటీ- శాస్త్రోదుదిడ- వాడిపోయి- పరాగం పోయి- స్థానం చెడి- గకారం లేకుండుటకాశ్రయమై- ఔన్నత్యమునకు స్థానమయ్యెను- ఉకారం చేత గ్రహింపబడిన లికారమునకు స్థానమయి- ఆ స్తనములయొక్క రీతిని పొందలేక తుచ్ఛమయ్యెను అని తాత్పర్యం.

క॥ కొమరుగుబ్బలతో బోరనగము। లావృద్ధిగనియారుగమనమునకు।
లాగి మొదటవుం భావంబైతుమ। పొక్కిలికో డెగతులుగలుగనికనినక॥

స్తనములతో బోగలేక నగములు- మిక్కిలివృద్ధిగని- ఆకారవృద్ధిపొంది-నాగములై- అరుగమనములకోడి-పౌరుషమునుపొంది-మొదట- పుం-శబ్దముగలదై పున్నాగమై భూమియందునాటికొనెను.

గీ॥ కచకుచాననగళనేత్రకరయుగముల। కళికుభృచ్చంద్రదరవారిజ
లతలోడి। పారెధరజొచ్చెక్షయియించెనీటమునిగె। బంకమునజిక్కెనిదు
ద్దలైబయలుకురికె॥

కొప్పునకు - కుచములకు- ముఖమునకు- కంఠమునకు- నేత్రములకు- చేతులకు- తుమ్మెదలు - పర్వతములు - చంద్రుడు - శంఖం , పద్మములు - లతలు - వోడిపోయి తుమ్మెదలు పారిపోయినవి. పర్వతములు భూమిలోకి వెళ్లిపోయినవి. చంద్రుడు క్షీణించుచున్నాడు. శంఖం నీళ్లలోకివెళ్లిపోయినది. పద్మములు బురదలోకిచేరినవి. లతలు పొడుగులై పయికి పడిపోయినవి.

గీ॥ పల్లవంబూనిసఖియమేనెల్లజేసి। పద్మగర్భుండులాదీసి వాగుడి
చ్చి। బూవిసర్జించియప్పుడప్పువ్వుబోడి। డెందమొనరించెసందేహమొం
దనేల॥

చిగురుటాకులతో చిన్నదానిశరీరమంతా చేసి బ్రహ్మదేవుడు పల్లవంబు అనేశబ్దంలో -ల- అనేఅక్షరముతీసివేసి, -వ- అనేఅక్షరముకు గుడియిచ్చి, -బు- అనేఅక్షరముతీసివేసి శేషించిన అక్షరములు పవి అయినవి. పవి అనగా వజ్రాయుధముగా ఆచిన్నదానికిమనస్సును చేసినాడని తాత్పర్యం.

గీ॥ కిసలయంబుననీమేనుబొసగజేసి। సరగకీదీసి యాయూచ్చిసా
గుడిచ్చి। జేసెనాబోలుధాతనీచిత్తములర। గాకగల్లునెసీపనీ కఠినబుద్ధి॥

చిగురుటాకులు అన్నీ నీయొక్క శరీరం జేసి కిసలయం అనే శబ్దంలో -కి- అనే అక్షరము తీసివేసి -య- అనే అక్షరము తీసివేసి -స- అనే అక్షరముకు గుడి యిచ్చి శేషించిన అక్షరములు శిల అయినవి. శిల అనగా రాయి, బ్రహ్మదేవుడు రాయిగానీ మనస్సును జేసినాడా యేమి, అని తాత్పర్యం-

సీ॥ ఘనకేశియనినీవుచనకరాకుసమీర భుజగరోమాళియీపువ్వుబో
ణి। మీనాక్షియనినన్నో మీరకుకోకంబ చంద్రికాహాస యీచంచ్రిపడిన।
బింబోష్ఠియనినన్నో బెదరించకుశుకంబసాంకవామోసయీసన్నుతాంగి।
పద్మాస్యయనినన్నోకలహించకుమృగాంక స్వర్భాను వేణియీజలజపాణి।
శ్వాసవక్షోజవచనాస్యవాసవముల। బంధువులుగానమీకు జెప్పంగివల
సె। నిటులవినకున్నపరువులనిడుటయెగిరి। పడుటకూయుటకందుటఫలము
మీకు॥

౧- ఓ వాయువా మేఘములవంటి తలవెంట్రుకలుగలదనియుట్టరాకు- భుజగమువంటినూగారు- గాలిని మ్రింగునని భావం-

౨- ఓ చక్రవాకమా మత్స్యములవంటి నేత్రములుగలదని అధికప్రసంగముచేయకుమీ వెన్నెలవంటి నవ్వుగలది- చక్రవాకములకువిరహం గలుగును-

౩- ఓ చిలుకా దొండపండువంటియధరముగలదని బెదరించకు- యీవిడ పునుగు వంటి పరిమళం గలది- పునుగుపిల్లి చిలుకనిజంపునని తాత్పర్యం-

౪- ఓ చంద్రుడా పద్మముఖియనికలహం చేయకు- రాహువువంటిజడగలది- రాహువుచంద్రుని మ్రింగును- గాలి శ్వాసమునకుబంధువు- చక్రవాకముస్తనములకు బంధువు- వచనములకు చిలుక బంధువు- ముఖమునకుచంద్రుడు బంధువు- యీప్రకారం బంధువులుగనుకమీకు చెప్పవలసివచ్చెను- అటులవిననియెడల- పారిపోవుట- యెగిరిపడుట- కూయుట- కందుట- మీకు ఫలము. అధికప్రసంగము చేసినవారికింతే ఫలమని తాత్పర్యం-

సీ॥ రాగాదనక చక్రరాజి తన్నలయింప రాజానుజా మనోరమణ
యనుచు। కోడిగంబెనయ జొకుృట సదాగ్రహమాది ననుగాడ్పనోం
ప శేషాంకయనుచు। ముఖవరాంతరరంగ ముచితమేయన తమీ గమను
డేచగ దమశ్శమనయనుచు। తుది శరస్థితిజేయ దోషమన్న మరుండుతె

గజాడ హారశర స్త్రీర్థయనుచు। సఖుల రదనేత్ర చరణోష్ఠ సత్కుచము
లు। కోరక చకోర పల్లవ కుధరములను। వెలయు నళి చంద్రికాఘు కోకి
ల పయోదములను। గనె, నగె, పల్కె, వేనలిపిదల్చె॥

రాగూడదని యాలోచింపక చక్రవాకపక్షులకు యింకాం బాధ పెట్టగా- చంద్రుని చెల్లెలివై నిమిటి యనుచున్నది- చక్రవాకములు చంద్రుని దలంచుటవలన భయపడుచున్నవని తాత్పర్యం, బాల్యంచేత చొక్కగా ఆగ్రహమెందుకన గాలి బాధింపగా శేషుచిహ్నుడా యనుచున్నది- గాలిని శేషుడు తినునని తాత్పర్యం, ఘుఖమున కెప్పడూ భంగం చేయుట తగునా యనగా చంద్రుడు బాధింపగా చీకటిని బోగొట్టువాడా యనుచున్నది. చీకటిని బోగొట్టినరాత్రి యుండదు గనుక చంద్రుడుండడని తాత్పర్యం. తుదను బాణములు నిలుపుట మంచి గాదనగా మన్మథుడు చంపుటకై రాగా శివుని శిరస్సును గంగచేతను పవిత్రంజేసినవాడా అనుచున్నది. తన చెలికత్తెలగుంపు దంత- నేత్ర- చరణ- కుచములు జూచి-పూమొగ్గ- చకోరం- పల్లవం- పర్వతం అనుకొనివచ్చిన తుమ్మెదలు- వెన్నెల- కోకిల- మేఘములు రాగా- చూచెను- నవ్వెను- పల్కెను- కొప్పువిప్పెను- తుమ్మెదకు పరాభవముగాగకుకన్నులు జూపినది. నవ్వుటవలన- వెన్నెలకు పరాభవం పలుకువలన కోకిలకు పరాభవం- కొప్పు విప్పటవలన మేఘమునకు పరాభవం అని తాత్పర్యం.

స॥ అంధకప్రియ సూతివై విషపంక సంకలితాంకము వహించు ఖ
లుడవీవు। యనిశమ్ము నేత్రమ్ములను మారుకొని సత్ప్రధానతల్ జెరుచు
నీ మేనమామ। భాసుర స్పృపదజా పాంశుచ్ఛదాపకర్షణ కర్కశుండునీ
యొసగు సఖుడు। ధరణినెల్లడ ప్రసూత ప్రసవాభిఖ్యను వహించి దిరు
గు నీ సహచరుండు। ఔర దర్పక మీరు కృష్ణాలకాప। కార వైరస్యము
న ధర్మకారులగుట। భీమ విజయాహిత గుణానుకామ మహిమ। అవని,
మష్టచతుష్టయంబనుటకరుదే॥

ఉదకప్రియుడైన నారాయణునికి ప్రియపుత్రుడవై ఉదకపంకంతో చేరిన పద్మమునువహించిన దుర్మార్గుడవని మన్మథునిపరమైన అర్థం- అంధుడైన ధృతరాష్ట్రుని పుత్రుడవై పాపంతో గూడినవాడవు అని దుర్యోధనపరం' ఎల్లప్పుడు పద్మములబాధించి నక్షత్రప్రాధాన్యం బోగొట్టువాడు నీమేనమామయగు చంద్రుడు. ఎప్పుడు జూదములాడి సత్పురుషప్రాధాన్యము ను జడగొట్టువాడని శకునిపరం. ప్రకాశమానమైన వృక్షస్థానమందు పుట్టిన తెల్లని పండుటా.

కులను పూరించియున్నాడు నీ సఖుడైనగాని. ద్రౌపదికొఱకు తెల్లని వస్త్రాలు సమకూర్చిన వానిని సుశ్లోకనకుండు. భూమియందంతటనూ పుట్టిన పుష్పముల శోభను వహించిన నీస్నేహితుడైన వసంతుడు. భూమియందంతటా ప్రసిద్ధుడైన సూతుని కొడుకు పేరు వహించినవానిని కర్ణుని అంగరాజన్నకుడాయనియు- నిర్వంశులనాడా ఆగ్నేయధనుడు. ద్రౌపదీ కేశపాశాకారుని విరోధనుడు. ధర్మజునకు విరోధం. ధర్మజునకు విరోధి. భయంకరమైన జయంతుని సహాయించిన సుయోధనుడు- కీచకుడు- లగ్నునకు- విరోధం చేసిన వారిని యు- నష్టపరుచుటకుగా- సారథి- పాండవులు- పాండుతుడు- తెంపినయుద్ధం- ఘటోత్కచ- శకుని- సుశ్లోకన- కిరీటులని తాత్పర్యం.

సీ॥ నడచెనా గండుగంధసింధుర ఘూర్ణిత వేసంత యంచను నటుపుం
డుగనునను। పలికెనా వల్లకీ కలకంఠ కిలగిరకాండజశబ్దని నటుపుం
డుగనునను। నవ్వెనా చంద్రికా నవసార మల్లికా ఉరుహీరముల నటుపుం
డుగనునను। చూచెనా పుష్పనారాచజాతస్ఫురత్కాంతి దిశలను లటుపుం
డుగనునను। యేమిజెప్పుదునాయింతి కన్నిగిడు। యుహహా యిది నీకు రతి
కేళికబ్బెగాక। పరమభాగ్యశాలియో పాండురంగ। విఠ్ఠలేశ యనం
త రవిప్రకాశ॥

నడచినచో గంధసింధురములయందు మదంతోగూడిన యేనుగుల సమూహమును నిరాకరించుచున్నది. పలికితే వీణా-కోకిల-పారావతముల ధ్వనులను నిరాకరించును. నవ్వితే వెన్నెల- వజ్రము లు- మల్లెలు- ముత్యాలను నిరాకరించును. చూచితే మన్మథ బాణములైన పుష్పముల యొక్క కాంతులను నిరాకరించును ఎత్తుగీతయొక్క నాలుగు చరణముల అర్థం స్పష్టంగా తెలుస్తున్నందున యిదుగో వేయలేము.

సీ॥ కంధరంబలక సంకాశంబుగాలేక లలనవక్త్రోజ్జ్వల్యంబు గో
రె। చంపకంబా మోదసంపదకై ముఖ్యపద్మలతగాంచి కాంతి నాగెదంబు
గోరె। ప్రకరంబు నేత్రసంపదకుముట ప్రాంకృతిదప్ప కంతాకృతి సనదగో
రె। పవనంబు నిశ్వాస ఘటితిగా కదళీకాండకంబూని యాస్యన గతిముగో
రె। తిరిగి కటి నాభి హాసక్రుతి ప్రశస్తి। గనక మొగవెట్టి సుమవనదీ ఖం
డితముల్లై। వంకరతనంబుబూని త్రివర్గ్యఫలము। లలముకొని మేరలకునూ

రమాయెనోర॥

సింధురము- మేఘం-ముంగురులతో సమానంగాలేక- క- వర్ణంలేక అనగా ధరమయ్యె నన్నమాట. పర్వతంబాయి స్తనములతో సామ్యమునుగోరినది. చందనం ఆహ్లాదనరసని ము ఖ్యప్రాశస్త్యంలేక మొదటివర్ణంలేక- అనగా దనమై బంగారమై కాంతిసామ్యమును కోరె ను- ప్రదరంబు- బాణం నేత్రసంపదకు భయపడి ప్రక్షిప్తమైన ఆకారంతప్పి- ప్ర- లేక- దర మై- కంఠంతో సామ్యమును బొందగోరెను పవనం- వాయువ నిశ్వాసపద్ధంగాకి- అపకారము నుపొంది- పకారంలేనిదై- వనమై యావ్వనంయొక్క సామ్యమును గోరెను. తిరిగి పోయి త లక్రిందై- అనగా- ధరము- రధమై- దనము- నదమై- దగము- రదమై- వనము- నవమై- కటి- నాభి- హాస కృతులయొక్క ప్రశస్తిని బొందలేక రధము- మొరబట్టి- నదము గుడిపడి- రద ము అనగా దంతము- ఖండితమై- నవముపంకిరబొంది మూడింటివర్గం తొమ్మిదై సాదృశ్యం బునకు దూరమయ్యెను.

గీ॥ ఆననాధరగళమూర్తులతివకజుడు। చంద్రి కురువింద శంఖ చం చలత జేసి। నంను తచ్చిహ్నాకాఠిన్యశిత చలతలు। పొందె కచ కుచ హా స దృష్టుల నోనర్చె॥

ముఖం- అధరోష్ఠం- కంఠం- శరీరం బ్రహ్మదేవుడు- చంద్రుడును- కెంపును- శం ఖమును- మెరుపును- చంద్రుడును ముఖమును జేసిన్ని. కెంపును అధరోష్ఠంచేసిన్ని- శంఖము ను కంఠమును జేసిన్ని- మెరుపును శరీరంగాచేసిన్ని చిన్నదాన్ని సృష్టించి వాట్లలో నున్న జబ్బులను తీసినాడు- అవియేవనగా- చంద్రుడులోవున్న నల్పెన్నమున్ను- కెంపు యొందున్నకాఠిన్యమున్ను- శంఖమందున్న ధావల్యమున్ను- మెరుపుయొందున్న చపలతనున్ను తీసి తిరిగి ఆచిన్నదానియొక్క అవయవములయందే పోనివ్వకుంటా సర్జనాడు- అవి వేటి యందనగా నల్పెన్నం కొప్పయందుననున్న- కాఠిన్యం కుచములయందున్న- ధావల్యం నవ్వు యందున్న- చపలతను నేత్రములయందున్న సర్దినాడు.

చ॥ వనద ఝషేందు జంబీర సువర్ణములన్ గిరి నీట నింగి చెట్ల ను సెగ నెక్కనీద బహుళవ్యధబొల్పడ మాగ కాగ నార్వను బెళుకం గ కంద నిలరాల కరుంగను నీధుగ్రక్క మున్గ నవయ నొక్కవడ నీరుగ నొనర్చె కచాక్షిముఖ స్తనాంగములూ॥

మేఘం- చేపలు- చంద్రుడు- నిమ్మపళ్లు- బంగారమున్ను యివి ఆచిన్నదానియొక్క కొప్పు

కున్ను- నేత్రములకున్ను- ముఖమునకున్ను- కుచములకున్ను- శరీరమునకున్ను సమానము లు వచ్చి ఆ అవయవములకోడి తపస్సులకు వెళ్లెను- పర్వతములమీదికి మేఘములున్ను, నీళ్లలోకి చేపలున్ను- అంతరిక్షమునకు చంద్రుడున్ను- చెట్లకు నిమ్మపండ్లున్ను- అగ్నిహోత్రములోనికి బంగారం వెళ్లి- అక్కడికి పూరుకోక- పయికియెక్కుతున్నవి మేఘములు- యీదుతూవున్నవి- చేపలు- ఉభయపక్షమందు కృష్ణపక్షమందు బాధపడుతూవున్నాడు చంద్రుడు- వాడిపోతున్నవి నిమ్మపండ్లు- కాగిపోతున్నది బంగారం- అక్కడికి పూరుకోక అరుస్తూవున్నవి మేఘములు- బెదురుతూవున్నవి చేపలు- కందిపోతూవున్నాడు చంద్రుడు, రాలిపోతూవున్నవి నిమ్మపళ్లు కరిగిపోతూవున్నది బంగారం- అక్కడికి పూరుకోక నీళ్లుగ్రక్కుచున్నవి మేఘములు- మునిగిపోతూవున్నవి చేపలు- అరిగిపోతూవున్నాడు చంద్రుడు- నుసుకులుపడిపోతూ వున్నవి నిమ్మపళ్లు. నీరయిపోయినది బంగారం.

చ॥ వర భుజగేశ సింహములు శ్వాసఖ వేణ్యవలోకన స్వరయోగ్య౹వర ములకోడి వారధి వనంబుల పుట్టల పూరులన్ గుహాం౹తరముల మున్నవి క్కరి శిన దాగి రపింపగ నిట్టూర్పు లివ్వ౹ స్వరగతి నేగ నీడగని తొత్తరపాటు దగ జేసితౌ చెలీ॥

